మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శనివారం | 2 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8



## 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

6 లో




# హస్తవాసి ఎవరో..?

## హుస్నాబాద్

- బీసీనా లేక ఓసీకా..?
- దరఖాస్తు చేసుకున్న పలువురు నాయకులు
- ఏఐసీసీకి ఇద్దరి పేర్లు
- సిపిఐతో పొత్తు కుదిరితే హుస్నాబాద్ సీటు గల్లంతెనా..?

హుస్నాబాద్,సెప్టెంబర్ 01,(మనం న్యూస్): రెండు, మూడు నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. అందరికంటే ముందుగా అధికార బీఆర్ఎస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పేరును ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. దీంతో ప్రధాన ప్రతిపక్షమైన హస్తం పార్టీ అభ్యర్థి ఎవరనే దాని పై ఉత్కంఠ నెలకొంది. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచి మంచి జోష్‌లో ఉన్న క్రమంలో ఆ పార్టీ నుంచి టికెట్ ఆశించే వారి సంఖ్య పెరిగింది. అధిష్టానం సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వొంటెల రత్నాకర్, లింగారెడ్డి, డా.గజ్జెల మల్లేశ్ దరఖాస్తు చేసుకున్నారు. పీసీసీ ఎన్నికల




కమిటీ పరిశీలించి అందులో నుండి ఇద్దరి పేర్లను ఏఐసిసికి పంపించినట్లు సమాచారం. హుస్నాబాద్ హస్తం పార్టీ అభ్యర్థి ఎవరనే దాని పై ఉత్కంఠ నెలకొంది. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచి మంచి జోష్‌లో ఉన్న క్రమంలో ఆ పార్టీ నుంచి టికెట్ ఆశించే వారి సంఖ్య పెరిగింది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు సీట్లను బీసీలకు ఇస్తారని వార్తలు వస్తున్న నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గం సీటును బీసీకా లేదంటే ఓసీకి కేటాయిస్తారనే ఉత్కంఠ ప్రజల్లో నెలకొంది. హుస్నాబాద్ నుండి బీసీ అభ్యర్థి

మిగతా 2లో..
















## ఫారూఖ్ మనసు మారిందా...?

-హస్తం వైపు చూస్తున్నాడా...?

-వాట్సప్ గ్రూపులో కాంగ్రెస్ నేతల ఫోటోలు

8 లో



## ఒక్క ఛాన్స్ ఇవ్వండి

- విద్యార్థి దశ నుండే హస్తం వెంట
- మదన్ మోహన్ ఆశయ సాధన కోసం కృషి
- కార్యక్రమాల నిర్వహణలో ముందంజ
- ప్రజా సేవకే జీవితం
- జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మార్క సతీష్‌కుమార్

2 లో



# హుస్నాబాద్ హస్తవాసి ఎవరో..?

మొదటి పేజీ తరువాయి..

కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ నిలబడతారనే ప్రచారం జోరుగా జరుగుతుంది. 1972 నుండి 2004 వరకు ఇందుర్తి నియోజకవర్గం ఉండేది. 2009 లో నియోజకవర్గ పునర్విభజనలో ఇందుర్తి నియోజకవర్గం హుస్నాబాద్ నియోజకవర్గంగా మారింది. ఇందుర్తి నియోజకవర్గంలో హుస్నాబాద్, చిగురుమామిడి, కోహెడ, బెజ్జంకి మండలాలు ఉండేవి. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో కోహెడ, చిగురుమామిడి, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, హుస్నాబాద్, సైదాపూర్ మండలాలతో కలిపి హుస్నాబాద్ నియోజకవర్గంగా ఏర్పడింది. 1972 నుండి 2018 వరకు 11 సార్లు ఎన్నికలు జరిగగా 1985 లో మాత్రం ఒకసారి ఉప ఎన్నిక జరిగింది. ఇందులో వివిధ పార్టీల నుండి పోటీ చేసిన అభ్యర్థుల్లో 6 సార్లు ఓసీ అభ్యర్థులు గెలువగా 5 సార్లు బీసీ అభ్యర్థులు గెలుపొందారు. గత మూడు సార్లు వరుసగా ఓసీ అభ్యర్థి మాత్రమే విజయం సాధిస్తున్నారు. ఈ సారి నియోజకవర్గంలో బీసీ అభ్యర్థిని గెలిపిస్తామంటూ బీసీలు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలో 2,30,902 ఓట్లు ఉండగా అందులో బీసీ ఓట్లు 1,26,097 ఉన్నాయి.

**ఏఐసీసీకి ఇద్దరి పేర్లు..?**

హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో ఏఐసీసీకి కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిల పేర్లు పోయినట్లు సమాచారం. కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ అగ్రనేతలను కలిసి ఈ సారి మాత్రం నాకు హుస్నాబాద్ అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని ఆయన కోరారు. గత 30 ఏండ్లుగా ఏ కష్టమొచ్చినా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని కాపాడుకుంటూ వచ్చాను అని ఆయన కాంగ్రెస్ నాయకులకు తెలిపి టికెట్ అభ్యర్థిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే గతంలో ఎమ్మెల్యేగా గెలిచాను ముల్కనూర్ బ్యాంక్ అధ్యక్షుడిగా పని చేస్తున్నాను నియోజకవర్గంలోని రెండు మండలాలు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో ఓటు బ్యాంకింగ్ నాకే ఉంటుందని టికెట్ నాకే కేటాయించాలంటు ఆయన అగ్రనేతలను డిమాండ్ చేస్తున్నారు. టికెట్ కోసం ఏవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.

**సిపిఐతో పొత్తు కుదిరితే టికెట్ గల్లంతేనా..?**

సిపిఐ పార్టీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంటే హుస్నాబాద్ టికెట్‌ను మాజీ శాసనసభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆశిస్తున్నాడు. ఒక వేళ పొత్తు కుదిరితే మాత్రం కాంగ్రెస్‌కు టికెట్ రాదనే అపోహ ప్రజల్లో, కాంగ్రెస్ కార్యకర్తల్లో రేకెత్తింది. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ మాత్రం సిపిఐతో పొత్తు ఉన్నప్పటికి ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి పోటీలోనే ఉంటాడు అంటున్నాడు. కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దు అంటూ ఆయన ధైర్యం చెబుతున్నారు. టికెట్ ఏవరికి కేటాయిస్తారో చూడాలంటే మరికొంత సమయం వేచి చూడాల్సిందే.

**అష్టలక్ష్మి సహిత లలితా పరమేశ్వరి దేవాలయంలో**

## సామూహిక కుంకుమార్చన



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: నిజ శ్రావణమాసం సందర్భంగా శ్రీ అష్టలక్ష్మి సహిత లలిత పరమేశ్వరి దేవాలయంలో లలితా పరమేశ్వరి అమ్మవారికి, అష్టలక్ష్మి అమ్మవార్లకు మహిళలు శుక్రవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు, అన్నదానం నిర్వహించారు. నిజశ్రావణ మాస శుక్రవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కృపాకర్చార్యులు, వెంకటాచార్యులు తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు జి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా అష్టలక్ష్మి సహిత లలిత పరమేశ్వరి దేవాలయంలో అష్టలక్ష్మి హోమాలు, సామూహిక శ్రీ చక్ర సహిత కుంకుమార్చనలు, అన్నదానం నిర్వహించబడుతుందన్నారు. కావున భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## రోజురోజుకు పెరుగుతున్న ముదిరాజ్‌ల నిరసనలు

**ఇంద్రేశం శివాజీ చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో**



పటాన్‌చెరు, సెప్టెంబర్ 01, మనం న్యూస్: పటాన్‌చెరు మండలం ఇంద్రేశం చౌరస్తాలో ముదిరాజ్ సంఘం నాయకులు రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ముదిరాజ్‌లకు న్యాయం జరగాలని వారు కోరారు. రాష్ట్రంలో 60 లక్షల మంది జనాభా ఉన్న ముదిరాజ్‌లను ప్రభుత్వం మోసం చేస్తుందని, కొంతమంది ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించకుండా ఆశ చూపి మోసం చేసిన కేసీఆర్‌పై ఆగ్రహంతో రగులుతున్నారన్నారు. నాలుగు ఎమ్మెల్యే సీట్లు ముదిరాజ్ కార్పొరేషన్, మత్స్యశాఖ ఫెడరేషన్‌తోపాటు నీలం మధుకు పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ముదిరాజులంతా కలిసి ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వీర్లాల సత్యనారాయణ, సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ గారాల శ్రీనివాస్, ఉట్ల సుంకరబోయిన మహేష్ ముదిరాజ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి

**-సెప్టెంబర్ 01 పెన్షన్ విద్రోహ దినం**

**-తపస్ జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి**

సిద్దిపేట, సెప్టెంబర్ 01, మనం న్యూస్ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల పక్షపాత వైఖరి ప్రదర్శించకుండా వెంటనే ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని తపస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున సిపిఎస్ రద్దు... ఓపిఎస్ అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి రామేశ్వర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం అమలులోకి వచ్చిన సెప్టెంబర్ 01న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తున్నామని, గత కొంతకాలంగా ఉద్యోగ ఉపాధ్యాయులు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసిప్రభుత్వ ఉద్యోగుల పట్ల సానుకూల వైఖరిని ప్రదర్శించాలని కోరారు. సిపిఎస్ విధానం వల్ల ఎంతో మంది ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఓపిఎస్‌ను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు మహేందర్‌రెడ్డి, శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, లింగమూర్తి, ఆయా జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్, శ్రీశైలం, పరమేశ్వర్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఛాన్స్ ఇవ్వండి



సిద్దిపేట, సెప్టెంబర్ 01, మనం న్యూస్ ప్రతినిధి: ఊహ తెలిసినప్పటి నుండి హస్తం వెంటే ఉన్నా. విద్యార్థి దశలో ఎన్ఎస్‌యుఐతో ప్రారంభించి నేటి వరకు పార్టీతోనే ఉన్నా. బలహీన వర్గాలకు చెందిన తాను ఇప్పటి వరకు సొంత ఖర్చులతోనే పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నా. సిద్దిపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ తరుపున పోటీ చేసేందుకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి ... ప్లీజ్... అంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మదర్ థెరిస్సా గోల్డ్ మెడల్ అవార్డు గ్రహీత మార్క సతీష్‌కుమార్ కోరారు. బిఆర్ఎస్ పాలనతో ప్రజలంతా విసిగివేసారిపోయారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని రేవంత్‌రెడ్డి నేతృత్వంలో బహుమతిగా అందజేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన తాను ఎన్ఎస్‌యుఐతో సిద్దిపేటలో ప్రస్థానాన్ని ప్రారంభించి దివంగత మంత్రివర్యులు మదన్‌మోహన్ ప్రియశిష్యుడిగా సిద్దిపేటలో అనేక కార్యక్రమాలు నాటి నుండి నేటి వరకు నిర్వహిస్తున్నానన్నారు. ఇటీవలే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలంటూ దరఖాస్తు చేసుకున్న మార్క సతీష్ కుమార్ శుక్రవారంనాడు పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌లను కలిసి మరోసారి విజ్ఞప్తి చేశారు. గత తొమ్మిదేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూనే కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో తాను పాల్గొంటూ వచ్చానన్నారు. సేవా కార్యక్రమాలు చేయడంలో తాను ముందున్నానని, నిరుపేదలకు దుస్తులను పంపిణీ చేయడం, కాంగ్రెస్ పార్టీ ప్రముఖుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు నిరుపేద ఆడపడుచుల వివాహాలకు పుస్తెమట్టెలు, బట్టలను అందిస్తున్నానన్నారు. అధికార పార్టీపై ఎప్పటికప్పుడు విమర్శలు చేస్తున్నందుకు తనపై ఎన్నో అక్రమ కేసులు బనాయించారని, అయినా కాంగ్రెస్ పార్టీ జెండాను వీడేది లేదన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడా విభాగంలో అనేక బహుమతులు గెలుపొందానని, పార్టీ కోసం క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పని చేస్తున్న తనకు అవకాశం ఇస్తారన్న ఆశతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాణంతో సమానమని, ఈ జీవితం ప్రజా సేవకే అంకితమన్నారు.

## ఎం.ఎస్. ధోని ప్రీమియర్ లీగ్‌కు ఎస్‌సిఏ క్రీడాకారులు

**-అండర్ - 14 విభాగంలో ముగ్గురు ఎంపిక**

**-సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్**

సిద్దిపేట, సెప్టెంబర్ 01, మనం న్యూస్ ప్రతినిధి: మారుమూల ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించడంలో భాగంగా ఎం.ఎస్.ధోని క్రికెట్ అకాడమీ వారు నిర్వహించే అండర్ - 14 విభాగానికి సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ నుండి ముగ్గురు క్రీడాకారులు ఎంపికైనట్లు సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన ఎంపికల్లో సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ తరుపున పాల్గొన్న వారిలో ముగ్గురు క్రీడాకారులు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. వీరిలో బౌలింగ్, బ్యాటింగ్‌లో 'లక్ష్మీ సహస్ర', వికెట్ కీపర్, బ్యాటింగ్‌లో 'సాయి హర్షిత్', బౌలింగ్ విభాగంలో 'అఖిల్ రఘువీర్'లు అండర్ - 14 విభాగానికి ఎంపికైనట్లు వారు తెలిపారు. సిద్దిపేట జిల్లా నుండి జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు, మారుమూల ప్రాంతాల్లోని క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సిద్దిపేటలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కల్పించిన మంత్రి హరీష్‌రావు కృషికి నేడు ఫలితం దక్కుతుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే సిద్దిపేట జిల్లా నుండి చాలా మంది క్రికెటర్లు జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు. ఎం.ఎస్.ధోని ప్రీమియర్ లీగ్‌లో సైతం లక్ష్మీ సహస్ర, సాయి హర్షిత్, అఖిల్ రఘువీర్‌లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు సాధించి సిద్దిపేటకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రీమియర్ లీగ్‌లో పాల్గొననున్న వారికి కోచ్‌లు బజ్జి, మధు, బాబు, మాజిత్‌లు శుభాకాంక్షలు తెలియజేశారు.







# కేసీఆర్ చిత్రపటానికి రక్తతిలకం



**-మూడవసారి ముఖ్యమంత్రి కావాలంటూ ముడుపు**

**-బిసిలకు టికెట్లు ఇవ్వండి**

**-మాజీ ఆప్కో ఛైర్మన్ మండల శ్రీరాములు**

కొమురవెల్లి, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ నాయకులు వివిధ రూపాల్లో సీఎం కేసీఆర్ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకోవడం చూస్తూనే ఉన్నాం. ఇదిలా ఉంటే తాజాగా కొమురవెల్లి మండల కేంద్రంలో మాజీ ఆప్కో ఛైర్మన్ మండల శ్రీరాములు సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఏకంగా తన రక్తంతో రక్తతిలకం దిద్ది సీఎం కేసీఆర్ పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. శుక్రవారం రోజున కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ముచ్చటగా మూడవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని గంగరేణి చెట్టుకు ముడుపు కట్టి మల్లన్నకు వేడుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ బిసి వర్గానికి చెందిన తనకే కేటాయించాలని, బడుగు బలహీన వర్గాల బిడ్డను బిసిగా గత 30 సంవత్సరాల నుండి రాజకీయ అనుభవం కలిగిన వాడినని, సీఎం కేసీఆర్‌కు వీరాభిమానిగా, ఆయన ఆశయాల మేరకు అధిష్టానం నిర్ధేశించిన ప్రతి కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వర్తిస్తూ వస్తున్నానన్నారు. స్థానిక నాయకులు తాముండగా జనగామ వైపు వలసవాద నాయకులు కన్నెత్తి కూడా చూడవద్దన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు ఇప్పటికైనా స్థానికులను గుర్తించి జనగామ టికెట్ బిసి వర్గానికి చెందిన తనకు ఇవ్వాలని కోరారు. జనగామ గడ్డపై పుట్టిన మేము ఈ గడ్డ రుణం తీర్చుకుంటామన్నారు. స్థానికేతరులు, ఎక్కడి నుంచో వచ్చి జనగామ గడ్డపై వారు చలామణి చేసుకుంటూ పోతే తాము ఊరుకునే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఈ ముగ్గురు రెడ్డి వర్గానికి చెందినవారు. ఇప్పటికైనా ఈ కుట్ర రాజకీయాలు మానుకొని జనగామ వైపు కన్నెత్తి చూడవద్దన్నారు. ఇద్దరు ఎమ్మెల్సీలుగా ఉన్నందున వారికి మరో నాలుగేళ్ల గడువు కాలం ఉందని, కనుక వారు టికెట్‌ను ఆశించవద్దని, స్థానిక బిసి వర్గానికి చెందిన బడుగు బలహీన వర్గాల బిసిగా తనకు 30 సంవత్సరాల అనుభవం కలిగిన రాజకీయ వ్యక్తిగా నాకు టికెట్ కేటాయించాలని ఆయన కోరారు. బిసి వర్గానికి కేటాయిస్తే బిఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో జనగామలో గెలిపించుకొని, మూడవ సారి సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు



మిరుదొడ్డి, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః ప్రజలు ఆధ్యాత్మిక చింతనతోపాటు భక్తిభావాన్ని కలిగి ఉండాలని పురోహితులు విఠల రాజపున్నయ్య శర్మ అన్నారు. శుక్రవారం శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామికి అభిషేకం, చందనోత్సవం, తమలపాకుల అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రమేష్‌శర్మ, కమిటీ సభ్యులు ప్రభాకర్, లింగం, బాల్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటయ్య, స్వామి, శ్రీనుతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 01 ఉద్యోగులకు చీకటి దినం



బెజ్జంకి, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః సెప్టెంబర్ 01 ఉద్యోగులకు చీకటి దినోత్సవంగా మిగిలిపోతుందని ఎస్‌టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బెజ్జంకి జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఎస్‌టియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఉద్యోగుల జీవితాల్లో సెప్టెంబర్ 01 ఎప్పటికీ చీకటి దినంగా మిగిలిపోతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నారోజు శంకరచారి, ఉపాధ్యాయులు రూప, శ్రీవిద్య, కనకలక్ష్మి, నాగేశం తదితరులు పాల్గొన్నారు.

## విఓఏల జీతాల పెంపు పట్ల ఎంపికి విఓఏల కృతజ్ఞతలు



మిరుదొడ్డి, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః ఐకేపి విభాగంలో పని చేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లకు జీతాలు పెంచినందున శుక్రవారం మిరుదొడ్డి మండల విఓఏలు మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిని శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విఓఏలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ జీతాలు పెంచాలని ప్రభుత్వానికి విన్నపించడంతో సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి వేతనాలు పెంచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఓఏలు మహేష్, యమున, పద్మ, మంగమ్మతోపాటు తదితరులు ఉన్నారు.

## బీజేపి దుబ్బాక మండల అధ్యక్షులుగా అంబటి శివప్రసాద్ గౌడ్

**నియామకపత్రాన్ని అందించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గంలో బీజేపి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దుబ్బాక మండలం గోసాన్‌పల్లి గ్రామానికి చెందిన అంబటి శివప్రసాద్ గౌడ్‌కు బీజేపి దుబ్బాక మండల పార్టీ అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మండలంలోని కార్యకర్తలను కలుపుకొని బీజేపి గెలుపుకు కృషి చేయాలన్నారు. అనంతరం అంబటి శివప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అతి చిన్న వయసులో అతిపెద్ద బాధ్యత అప్పగించిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డికి, బీజేపి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పార్టీ పటిష్టత కోసం ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే సారథ్యంలో దుబ్బాక నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకువెళ్తుందన్నారు. రాబోయే



సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో దుబ్బాక నియోజకవర్గంలో బీజేపి జెండా



ఎగురవేసేందుకు కృషి చేస్తామన్నారు. మరోసారి దుబ్బాక ఎమ్మెల్యేగా రఘునందన్‌రావు గెలవడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, నాయకులు సుంకు ప్రవీణ్, మచ్చ శ్రీనివాస్, రమేష్, బిక్షపతి, భానుప్రసాద్, పుట్ట వంశీ, బద్రి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా రాణించాలి

### మన ఊరు మన బడి ప్రాథమిక పాఠశాల ప్రారంభించిన నాయకులు

### పాఠశాలను దత్తత తీసుకున్న ఎర్త్ ఫౌండేషన్

మిరుదొడ్డి, సెప్టెంబర్ 01, మనం న్యూస్‌ః విద్యార్థులు క్రమశిక్షణతో చదువు కొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎంపిపి గజ్జల సాయిలు, జెడ్పిటిసి లక్ష్మి లింగం, ఆత్మకమిటీ ఛైర్మన్ భాస్కరాచారి, పిఎసిఎస్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు తుమ్మల బాల్‌రాజులు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలో ఎస్సీ మాదిగ, ఎస్సీ మాల కమ్యూనిటీ




హాళ్లను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మన ఊరు మన బడి కింద మంజూరైన ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు. ఎర్త్ ఫౌండేషన్ ఆద్వర్యంలో కాసులాబాద్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను దత్తత తీసు




కొని వారికి విద్యలో చక్కటి మెలకువలు నేర్పించారు. విద్యార్థులు నృత్యాలతో చూపరులను అలరింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మన ఊరు మన బడి పేరుతో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మన ఊరు మన బడి కింద మంజూరైన పాఠశాలలు అన్ని మౌలిక వసతులతో ఉన్నాయన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి విద్యను అందించడంతోపాటు



నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో అన్ని కుల సంఘాలకు ప్రత్యేక భవనాలతోపాటు అన్ని కమ్యూనిటీ హాళ్లు నిర్మించడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని కొనియడారు. ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్, ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, తెరాస నాయకులు బాలా గౌడ్, మాణిక్యం, సుతారి నర్సింలు, ధర్మారం బాగులు, మల్లయ్య, మాణిక్యం, రాజుతోపాటు కాసులాబాద్ గ్రామస్తులు, తెరాస, బీజేపి నాయకులు, ఎర్త్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీని ప్రకటించి నిరుద్యోగులను ఆదుకోవాలి

### నిరుద్యోగ యువకుడు కిషన్



మిరుదొడ్డి, సెప్టెంబర్ 01, మనం న్యూస్‌ః నిరుద్యోగులకు ప్రభుత్వం వెంటనే మెగా డిఎస్సీని ప్రకటించాలని నిరుద్యోగ యువ కులు కిషన్ కోరారు. శుక్రవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు ఉద్యోగం వస్తదేమో అని ఆశపడుతూ ఎదురు చూడడంతో ప్రభుత్వం మెగా డిఎస్సీని ప్రకటించకపోవడంతో నిరుద్యోగులు కూలీ పనులకు వెళ్లడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 13080 పోస్టులు ఖాళీగా ఉన్నాయని 2022లో సాక్షాత్తు అసెంబ్లీలో చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పుడు కేవలం 5 వేల పోస్టులు మాత్రమే ప్రకటించి నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని ఉద్యోగాలు వదిలి సమాజ మార్పుకు కంకణం కట్టుకున్న టీచర్లకు అన్యాయం చేస్తుందన్నారు. ఇప్పటికైనా మెగా డిఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



కొండపాక, సెప్టెంబర్ 01, మనం న్యూస్‌ః కొండపాక మండల కేంద్రానికి చెందిన ఎర్రోల్ల మల్లయ్య అనే వ్యక్తి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ బాధిత కుటుంబాన్ని శుక్రవారం రోజున పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఆర్థి చేయూతగా రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. అధైర్య పడవద్దని, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.

# విఓఏల జీతాల పెంపు హర్షనీయం

### సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం

నంగునూరు, సెప్టెంబర్ 01, మనం న్యూస్‌ః నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం తపనపడే మంత్రి హరీష్‌రావు సిద్దిపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉండడం మన పూర్వజన్మ సుకృతమని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఆయిల్‌పామ్ రైతు వెల్ఫేర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విఏఓల జీతాలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయించడం పట్ల విఓఏల ఆధ్వర్యంలో సీం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కింది స్థాయిలో పని చేసే ఉద్యోగులను గుర్తించి వారిని ఆదుకోవడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి హరీష్‌రావుకు అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. ఏ సంక్షేమ పథకం వచ్చినా ముందుగా సిద్దిపేటలో అమలు కావడం జరుగుతుందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు పిఎసిఎస్ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్, తెరాస మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, నాయకులు



జయపాల్‌రెడ్డి, ఏపియం ఆంజనేయులు, సిసిలు లింగం , శ్రీనివాస్, మల్లేశం, సాయిలు, సిబ్బంది బాల్‌రాజు, అద్యక్షులు శ్రీశైలం, విఓఏలు కిష్టారెడ్డి, విజయ్, అయోధ్య, భాగ్యలక్ష్మి, స్వరూప, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి




### పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు రామచంద్రారెడ్డి

తొగుట, సెప్టెంబర్ 01, మనం న్యూస్‌ః ప్రభుత్వం సిపిఎస్ విధా నాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్‌టియు తొగుట మండల శాఖ అధ్యక్షులు పి. రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తమ డిమాండ్‌ల పరిష్కారం కోసం వడ్డేర కాలనీ ప్రాథమిక పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ చంద్రారెడ్డి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాలు కలుగుతున్నాయని, ఈ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈక ఆర్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, పిఆర్‌టి యు మండల శాఖ ప్రధాన కార్యదర్శి కనకారెడ్డి, రాష్ట్ర బాధ్యులు హను మారెడ్డి, మల్లారెడ్డి, రమేష్, సిద్ధేశ్వర్, గౌరీ శంకర్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, రేణుక, లిఖిత, సురేందర్‌రెడ్డి, హనుమంతు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలు అవసరం

## -విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట
## -జెడ్పి ఛైర్‌పర్సన్ రోజా శర్మ
## -అట్టహాసంగా ప్రారంభమైన ఎస్‌జిఎఫ్ క్రీడలు

కొండపాక, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని జెడ్పి ఛైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఎస్‌జిఎఫ్ క్రీడలను ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు ఈ క్రీడలు తొలిమెట్టులాంటివన్నారు. ఆటల్లో నైపుణ్యత పెంపొందించుకొని జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి, రాష్ట్రానికి పేరు తీసుకురావాలన్నారు. ఉన్నత చదువులకు సైతం స్పోర్ట్స్ కోటా ఉంటుందని, దానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి అన్ని గ్రామాల్లో గ్రామీణ క్రీడా ప్రాంగణాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల ప్రత్యేక కృషితో సిద్దిపేటలో క్రీడా మైదానాలు, స్టేడియం ఏర్పాటు అయ్యాయని, వాటిలో ఎంతో మంది క్రీడాకారులకు నైపుణ్యత పెంపొందించే అవకాశాలున్నాయన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం కొత్త మండలాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం బాలకిషన్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకిషన్‌శర్మ, కందూరి



ఐలయ్య, గ్రామ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి రామేశ్వర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ అమరేందర్, ఎస్‌ఎంసి ఛైర్మన్ ఐలయ్య, పిఎన్‌ఆర్ సంస్థ ఛైర్మన్ నరేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### -అట్టహాసంగా క్రీడలు ప్రారంభం

జెడ్పి ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడలను అట్టహాసంగా ప్రారంభించారు. మండల స్థాయి క్రీడలైనప్పటికీ జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మ్యాట్‌లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు కబడ్డీ ఆడి విద్యార్థులను ప్రోత్సహించారు.

# దేవేందర్‌రెడ్డిని పరామర్శించిన ఎర్రోళ్ల శ్రీనివాస్



కొండపాక, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి తల్లి లక్ష్మి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని టిఎస్‌ఎంఐడిసి ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, తెరాస నాయకులు నూనె కుమార్, మాజీ ఎంపిపి బొద్దుల కనకయ్య, రుషి తదితరులు ఉన్నారు.

## అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన టెంపో ట్రావెలర్

### -ఘటనలో తొమ్మిది మందికి గాయాలు



కొండపాక, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః టెంపో ట్రావెలర్ డ్రైవర్‌కు మూర్ఛ రావడంతో అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో తొమ్మిది మందికి గాయాలైన సంఘటన గురువారం రాత్రి కొండపాక శివారులో గాయత్రి దేవాలయం సమీపంలో రాజీవ్ రహదారిపై చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్ మియాపూర్‌కు చెందిన కుటుంబీకులు గురువారం వేములవాడ దైవదర్శనానికి వెళ్లారు. తిరిగి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో రాత్రి డ్రైవర్‌కు మూర్ఛ వచ్చింది. అదుపుతప్పిన ట్రావెలర్ రోడ్డు కిందకు దూసుకెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సందీప్ (32), శ్రావణి (28), శ్యామల (38)లకు తీవ్ర గాయాలు కాగా, కావేరి (10), సమీక్ష (12), మంజునాథ్ (15), అఖిల్ (5), శ్రీపాల్ (30)లకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, శ్రీనివాస్‌లు వెంటనే వారికి ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విద్యుత్ వైర్లు ఒకదానికొకటి తాకి మంటలు చెలరేగాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు చేపట్టారు.

## 'మనం' కథనానికి స్పందన

# వెంచర్ యజమానులకు నోటీసులు అందించిన గ్రామ పంచాయతీ



మిరుదొడ్డి, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః అనుమతులు లేకుండా వెంచర్లను ఏర్పాటు చేస్తే వాటిని తొలగించడం జరుగుతుందని మిరుదొడ్డి పంచాయతీ కార్యదర్శి ఫ యీమ్ అన్నారు. 'నిబంధనలను తుంగలో తొక్కి వెంచర్ ఏర్పాటు' అనే శీర్షికతో గురువారం 'మనం' దినపత్రికలో ప్రచురించిన కథనానికి గ్రామ పంచాయతీ అధికారు లు స్పందించారు. శుక్రవారం వెం చర్‌ను ఏర్పాటు చేసిన యజమా నులకు గ్రామపంచాయతీ సిబ్బంది నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఫయీమ్ మాట్లాడుతూ గ్రామకంఠం నందు అక్రమంగా వేసిన వెంచర్‌ను వెంటనే తొలగించాలన్నారు. గ్రామకంఠంలోని శ్రీ సీతారామాంజనేయ






థియేటర్ స్థలంలో ఏర్పాటు చేసిన నూతన వెంచర్‌కు ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా వెంచర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇట్టి వెంచర్‌ను వెంటనే తొలగించి అనుమతులు తీసుకోవాలని నోటీసులు అందించడం జరిగిందన్నారు. మూడు రోజుల్లో వెంచర్‌ను తొలగించకుంటే పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామన్నారు.

# విద్యార్థులు సాంకేతిక విద్యను అలవర్చుకోవాలి

## ఇందూర్ కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ డే

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః విద్యార్థులు సాంకేతికతతో కూడిన విద్యను అలవర్చుకోవాలని జెన్‌టియు హైదరాబాద్ ఇంజనీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ ఎ. వినయబాబు అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల శివారులోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్ర





మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినయ బాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కోర్సుకు మంచి భవిష్యత్తు ఉందని, పోటీ రంగంలో నిలదొక్కుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలన్నారు. కాలానుగుణంగా ఇంజనీరింగ్ కోర్సు, సిలబస్‌లో మార్పులు జరుగుతున్నాయని, వాటికి అనుగుణంగా అప్‌డేట్ కావాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కృష్ణారావు మాట్లాడుతూ ఇందూర్ కళాశాల స్థాపిం



చిన నాటి నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తుందని, ఇప్పటికే ఎంతో మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలను సైతం అందించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యను అందిస్తున్నామన్నారు. కళాశాల ఛైర్మన్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల అన్ని సౌకర్యాలతో విద్యార్థులకు విద్యనందిస్తుందన్నారు. ఈ సంవత్సరం 183 మంది విద్యార్థులకు ఆయా విభాగాల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు రవీంద్రరావు, విభాగాల అధిపతులు ప్రవీణ్, స్టాన్లీ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పాండురంగం, డా. యాదయ్య, అస్మా జేబీన్, మంగమ్మ, పిఆర్‌ఓ బొడ్డు రఘు తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక పరివర్తన పాదయాత్రను

# జయప్రదం చేయాలి

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్



దౌల్తాబాద్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: డిబిఎఫ్, బామ్ సేఫ్, దళిత బహుజన ప్రజ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ నుండి 20వ తేదీ వరకు సామాజిక పరివర్తన పాదయాత్రను దుబ్బాక నియోజకవర్గంలో చేపట్టడం జరుగుతుందని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, బామ్‌సెఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాంపల్లి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, హక్కులు, చట్టాలు, ముఖ్యంగా ఓటు హక్కు వంటి సామాజిక అంశాలు, ప్రభుత్వ పథకాల వంటివాటిపై ప్రజలకు అవగాహన, చైతన్యం కల్పించేందుకు ఈ యాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. పాదయాత్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ఛైర్మన్, సీనియర్ జర్నలిస్టు మల్లెపల్లి లక్ష్మయ్య పాల్గొని ప్రారంభిస్తారన్నారు. ఈ యాత్రలో భాగంగా కూలీలు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. గురుకుల హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల సమస్యలను, సౌకర్యాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రకు దళిత బహుజన, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, జర్నలిస్టు సంఘాలతోపాటు అన్ని వర్గాల మద్దతు సహకారం అందించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, రాయపోల్ ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, కోశాధికారి నర్సింలు, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు సాయిలు, సీనియర్ జర్నలిస్టు శంభులింగం, బొల్లం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఓపిఎస్ విధానం అమలుకై ఎంఆర్ఓకు వినతి

### పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి త్యాగరాజ్



దౌల్తాబాద్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: పాత పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఓపిఎస్‌ను అమలు చేయాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు దౌల్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి త్యాగరాజు మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని, దీన్ని హరించడం సమంజసం కాదన్నారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా దౌల్తాబాద్ మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షులు రాజిరెడ్డి, ప్రధాన నాయకులు రాజసింహ, వేణుగోపాల్, సర్దార్ హుస్సేన్, అనిల్‌కుమార్, రాజశేఖర్, విష్ణువర్ధన్‌రెడ్డి, రవి, నాగరాజు, వనజ, వినోద, వసంతలక్ష్మి, మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 3న దుబ్బాకలో గద్దర్, సాయిచంద్‌ల సంతాప సభ



దౌల్తాబాద్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: ప్రజా యుద్ధ నౌక గద్దర్, రాష్ట్ర దివంగత నేత గిడ్డంగుల ఛైర్మన్ సాయిచంద్ సంతాప సభను ఈనెల 3వ తేదీన దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు మాలమహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు గువ్వలేగి సాయిలు తెలిపారు. శుక్రవారం దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ 3వ తేదీన నిర్వహించనున్న గద్దర్, సాయిచంద్‌ల సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా గద్దర్ కుమార్తె వెన్నెలక్క, గిడ్డంగుల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ రజిని సాయిచంద్, ఎంజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందల భాస్కర్, గాయకులు మిట్టపల్లి సురేందర్, ఏపూరి సోమన్న, శరత్ చంద్రలు హాజరవుతారన్నారు. ప్రజలను అనునిత్యం చైతన్యవంతం చేసి ఓటు ద్వారానే రాజ్యాంగం సిద్ధిస్తుందని చెప్పి ఓటు హక్కు చాలా విలువైనదని తెలిపిన గద్దర్, సాయిచంద్‌ల సంస్మరణ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా, పార్టీలకతీతంగా హాజరై విజయవంతం చేయాలన్నారు.

## 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట, సెప్టెంబర్ 01, మనం న్యూస్ ప్రతినిధి: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సూచించారు. 01 అక్టోబర్ 2023 నాటి కి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరు ఈనెల 2, 3 తేదీలలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ద్వారా తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంప్ నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. 01 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారితోపాటు, 18 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఓటరుగా నమోదు చేసుకోని వారు కూడా ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు.



## బాధిత కుటుంబానికి

# అండగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

దౌల్తాబాద్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: కుటుంబ పోషణ భారమై ఆత్మహత్య చేసుకున్న సూరలక్ష్మి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ శుక్రవారం పరామర్శించారు. మండల కేంద్రంలో ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబ సభ్యులకు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు తక్షణ సాయం కింద రూ. 5 వేలు ఆది వేణుగోపాల్ అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మల్లయ్య, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు పాడి ఆవు మృతి

### ఆదుకోవాలంటున్న రైతు రమేష్‌రెడ్డి



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: ప్రమాదవశాత్తు పాము కాటుకు గుర్రె పాడి ఆవు మృతి చెందిన సంఘటన దుబ్బాక మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పట్టణానికి చెందిన కిష్టమ్మగారి రమేష్‌రెడ్డి ఎప్పటిలాగే పాడి ఆవును తన పొలం వద్ద కట్టేసి ఉంచాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం పొలం వద్దకు వెళ్లి చూడగా పాడిఆవు పాముకాటుకు గుర్రై అక్కడిక్కడే మృతి చెంది ఉంది. పాడి ఆవుపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తనకు కుటుంబ పోషణ భారంగా మారనుందని, గతంలో లేగ దూడ, నేడు పాడి ఆవు మృతి చెందడం పట్ల రైతు రమేష్‌రెడ్డి కన్నీటిపర్యంతమయ్యాడు. పాడి ఆవు సుమారు రూ. 80 వేల విలువ గలదని, ప్రభుత్వం తరుపున తనను ఆదుకోవాలని రైతు రమేష్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందించిన కాంగ్రెస్ నాయకులు



మిరుదొడ్డి, సెప్టెంబర్ 01, మనం న్యూస్: బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాజయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మద్దెల మహేష్, గ్రామ అధ్యక్షులు రాజు, అంజయ్య, పర్శరాములుతోపాటు తదితరులు ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన జీడిపల్లి రాంరెడ్డి



తొగుట, సెప్టెంబర్ 01, మనం న్యూస్: తొగుట మండల పరిధిలోని వెంకట్రావుపేటకు చెందిన బొగ్గుల బాలయ్య కుమారుడు స్వామి, స్రవంతిల వివాహం శనివారం రాయపోల్‌లోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. కాగా ఈ వివాహానికి మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు, రైతుబంధు అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సుతారి రాములు, నాయకులు బండారు కిష్టాగౌడ్, పులిగారి లక్ష్మణ్;, సుతారి రాంబాబు, మిద్దె సురేష్, రాజు, భాస్కర్‌లు హాజరై నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.

## దోమల నివారణకు మందు పిచికారీ



తొగుట, సెప్టెంబర్ 01, మనం న్యూస్: గ్రామంలో పెరిగి దోమల బెడదను నివారించడానికి దోమల మందు పిచికారీ చేసినట్లు జప్తిలింగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి మల్లారెడ్డి తెలిపారు. దోమల వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉందని, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత టైర్లు, ఇంటి ఆవరణలో ఉన్న గుంతలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. గ్రామ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్‌ఎస్ మాజీ పార్టీ అధ్యక్షులు చిలివేరి మల్లారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ విషయమై సోదరితో వాగ్వాదం

**-విషం తాగి యువతి ఆత్మహత్యాయత్నం**

**-ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**



దుబ్బాక, సెప్టెంబర్ 01, మనం న్యూస్: సెల్‌ఫోన్ విషయమై సోదరితో వాగ్వాదం జరగగా మనస్తాపానికి గురైన యువతి విషం తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దుబ్బాక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన మర్గల శంకర్‌కు నదియ, నందిని, నవిత అనే ముగ్గురు కుమార్తెలున్నారు. వీరిలో పెద్ద కుమార్తె నదియ వివాహం జరిగింది. కాగా వీరిలో నవిత (18) డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతుంది. ఈనెల 30వ తేదీన మర్గల శంకర్, అతని భార్య వసంతలు పనికి వెళ్లడానికి ముందే నందిని, నవితలు సెల్‌ఫోన్ గురించి గొడవ పడగా తన భార్య వారిద్దరి ఫోన్‌లు బీరువాలో పెట్టి తాళం వేసి పనికి వెళ్లింది. అనంతరం సుమారు 10:15 గంటల సమయంలో ఇరుగుపొరుగు వారు ఫోన్ చేసి తమ చిన్న కుమార్తె నవిత గుర్తు తెలియని విషం తాగిందని సమాచారం అందించగా ఇంటికి చేరుకున్నామని, అప్పటికే వారు ప్రభుత్వాసుపత్రికి తరలించగా సిద్దిపేటకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ మేరకు సిద్దిపేటకు తీసుకువెళ్లి అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. కాగా శుక్రవారం అర్ధరాత్రి 1 గంట సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కాగా తమ కూతురు విషయంలో ఎలాంటి సందేహం లేదని తండ్రి పోలీసులకు తెలియజేశారు.

# అమర జవాన్ల స్మృతి వనం నిర్మాణానికి మట్టి సేకరణ

**బీజేపి మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి**

పాపన్నపేట, సెప్టెంబర్ 01, మనం న్యూస్: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా శుక్రవారం 'నా దేశం - నా మట్టి'లో భాగంగా పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో స్థానిక కోదండ రామాలయంలో కలశానికి పూజలు నిర్వహించి లాంఛనంగా కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం పరిణీత, ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, మండల బీజేపీ అధ్యక్షులు వడ్ల సంతోష్‌చారిల చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రతి గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి పిడికెడు మట్టిని గానీ, బియ్యం గాని సేకరించి ఢిల్లీకి పంపించడం జరుగుతుందని మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి తెలిపారు. ఢిల్లీలో భారత అమర జవాన్‌ల స్మృతి వనం నిర్మాణం కోసం ప్రతి ఇంటి నుండి సేకరించిన మట్టిని కలపడం జరుగుతుందని, ఈ పవిత్ర యజ్ఞంలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని ప్రధాని నరేంద్రమోదీ సంకల్పించడంతో బీజేపి శ్రేణులు పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమానిన నిర్వహిస్తున్నాయన్నారు. ఈనెల 17వ తేదీ వరకు ప్రతి గ్రామంలో మట్టిని సేకరించి ఢిల్లీకి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి మల్లప్ప, జిల్లా



నాయకులు నారాయణ, మండల నాయకులు గౌస్, వెంకట్, లక్ష్మణ్‌రావు, బూత్ అధ్యక్షులు లింగం, దుర్గయ్య, గ్రామ బీజేపి నాయకులు యాదగిరి, శ్రావణ్, దుర్గయ్య, నర్సింలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-రూ. 90 లక్షలతో నిర్మించిన హుడా పార్కు ప్రారంభం**

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**




రామచంద్రాపురం, సెప్టెంబర్ 01, మనం న్యూస్: కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. యాదవ సంఘం నిర్మాణానికి రూ. 30 లక్షలు, కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బీరప్ప గుడికి రూ. 30 లక్షలు, విద్యుత్‌నగర్ హనుమాన్ గుడికి రూ.5 లక్షలు, ఇందిరానగర్ చర్చి అభివృద్ధికి రూ.5 లక్షలు జివిఆర్ ఎంటర్‌ప్రైజెస్ తరుపున భారీగా విరాళాలు అందజేసి, రూ. 90 లక్షలతో నిర్మించిన హుడా పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కుల మత ప్రాంత భేదం లేకుండా అందరికీ సమన్యాయం చేస్తూ అన్ని వర్గాల ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతామన్నారు. అదేవిధంగా ఇటీవల సీఎం కేసీఆర్ మున్సిపాలిటీలకు ప్రకటించిన రూ. 25 కోట్ల నిధుల ప్రొసీడింగ్‌లు విడుదలైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ ఛైర్మన్ రాములు గౌడ్, మాజీ కార్పోరేటర్ అంజయ్య, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థినికి ఎమ్మెల్యే అభినందన



హుస్నాబాద్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: అక్కన్నపేట మండలం పెద్దతండాకు చెందిన గుగులోతు కాళిదాస్, భారతిల కుమార్తె గుగులోతు సంతోషినిని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అభినందించారు. ఈసివిసి మెడికల్ కళాశాల, హైదరాబాద్‌లో విద్యనభ్యసించిన సంతోషిని ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో 1646 ర్యాంక్ సాధించడం గిరిజన నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ వారు కలువగా ఎమ్మెల్యే సతీష్‌కుమార్ సంతోషినిని అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. బాగా చదువుకొని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## జేఎల్ఎం అభ్యర్థులకు పోల్ టెస్ట్



సంగారెడ్డి, సెప్టెంబర్ 01, మనం న్యూస్: సంగారెడ్డి పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం జూనియర్ లైన్‌మెన్ అభ్యర్థు లకు పోల్ టెస్ట్ నిర్వహించారు. అభ్యర్థులకు స్తంభం ఎక్కే నైపుణ్యం పరిశీలించేందుకు ఈ పరీక్షను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ జిల్లా అధికారి మాధవరెడ్డి తెలిపారు. అభ్యర్థుల పరీక్షకు సంబంధించిన అన్ని దృశ్యాలను వీడియోలో చిత్రీకించినట్లు తెలిపారు. 16 పోస్టులకు గాను 189 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.

## దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**ఏఎంసి ఛైర్‌పర్సన్ చింతల జ్యోతికృష్ణ**



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: దుబ్బాక నియోజ కవర్గ అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని ఏఎంసి ఛైర్‌పర్సన్ చింతల జ్యోతి కృష్ణ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాల కోసం రూ. 1.76 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇందుకు గాను దు బ్బాక ప్రజల పక్షాన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుం చేందుకు ఎంపి కృషి చేస్తున్నాడన్నారు. ప్రతిరోజు ప్రజల్లో ఉంటూ దుబ్బాక నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం పాటుపడు తున్న నాయకుడు ఎంపి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. త్వరలో జరగబోయే నియోజకవర్గ ఎన్నికల్లో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యేగా గెలుపొందడం తథ్యమన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: మండల పరిధిలోని మునిగడప గ్రామానికి చెందిన కొత్తింటి వెంకటయ్య (55) అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ సేవా దళ్ నాయకులు పరామర్శించి 50 కిలోల బియ్యం, రూ.2500 నగదు అందించారు. ఈ సందర్భంగా సేవాదళ్ నాయకులు ప్రసాద్, మరాఠి వెంకటస్వామి మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబ సభ్యులు మృతి చెందితే వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ తరుపున ఆదుకుంటామన్నారు. వారి వెంట లింగప్ప, మామిండ్ల కిషన్ యాదవ్, యాదగిరి చారితోపాటు తదితరులు ఉన్నారు.

## నేడు సిద్దిపేటలో అమరుల ఆశయాల సాధన సమావేశం

**-ముఖ్య అతిథిగా హాజరుకానున్న మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్**



సిద్దిపేట, సెప్టెంబర్ 01, మనం న్యూస్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంతో మంది తను వులు చాలించారని, అయిన ప్పటికీ తాను స్వరాష్ట్రంలో వారి ఆశయాల సాధన జరగడం లేదని, అందుకోసమే జాతిని చైతన్యపరిచేందుకు తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా నేడు సిద్దిపేటలో నిర్వహిస్తున్నామని జేఏసి జిల్లా కన్వీనర్ మీసం నాగరాజు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మధ్యాహ్నం 11 గంటలకు ఉద్యమ సన్నాహక సదస్సును నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఏసి ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ హాజరవుతున్నారన్నారు. తొలి, మలి దశ ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు, కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. పోరాటాల ద్వారా సాధించుకున్న రాష్ట్రంలో గత పదేళ్లుగా జరుగుతున్న అక్రమ అవినీతి, కుటుంబ పాలన మూలంగా అమరుల ఆశయాలు మంటగలిశాయని, నిరంకుశ పాలకులను గద్దె దించడమే లక్ష్యంగా సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఫారూఖ్ మనసు మారిందా...?



సిద్దిపేట, సెప్టెంబర్ 01, మనం న్యూస్ ప్రతినిధిః బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా కొనసాగుతున్న మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మనసు మళ్లీ కాంగ్రెస్ వైపు మళ్లిందా.... అనే అనుమానానికి తావిస్తున్నాయి కొన్ని ఫోటోలు. శుక్రవారం రోజున ఓ వాట్సప్ గ్రూప్‌లో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు సర్వే సత్యనారాయణ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, రాహుల్‌గాంధీ, సోనియాలతో దిగిన ఫోటోలను తన వాట్సప్ నెంబర్ నుండి షేర్ చేశాడు. గతంలో ఫారూఖ్ హుస్సేన్ కాంగ్రెస్‌లోనూ క్రియాశీల పాత్రను పోషించారు. కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడిగా పేరున్న ఫారూఖ్ హుస్సేన్ మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్, ఎమ్మెల్సీ పదవులను కూడా నిర్వహించారు. గతంలో దుబ్బాక, సిద్దిపేట రెండు నియోజకవర్గాలు తనకు రెండు కళ్లలాంటివని చెబుతూనే అందుకు అనుగుణంగానే రెండు నియోజకవర్గాల్లోనూ విరివిగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అభిమానులను సంపాదించుకున్నారు. అందరితోనూ కలివిడిగా ఉంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఉండే ఫారూఖ్ హుస్సేన్ కొన్ని రాజకీయ పరిస్థితుల మూలంగా బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ ఎస్ పార్టీలోనూ ఆరేళ్ల పాటు ఎమ్మెల్సీగా కొనస గగా, ఇటీవలే తన పదవీ కాలం ముగిసింది. పదవీ కాలం ముగిసినప్పటికీ మరేరకమైన పదవి లభించకపోవడమో, లేదా మరే కారణమో తెలియదు కానీ తన నెంబర్ నుండి తానే స్వయంగా ఓ వాట్సప్ గ్రూప్‌లో కాంగ్రెస్ నాయకులతో దిగిన ఫోటోలను షేర్ చేయడం చర్చకు దారితీసింది. ఈ విషయమై ఫారూఖ్ హుస్సేన్‌ను సంప్రదించడానికి ప్రయత్నించినప్పటికీ ఫోన్‌లో అందుబాటులోకి రాలేకపోయారు. ఏది ఏమైనా మళ్లీ ఫారూఖ్ మనసు కాంగ్రెస్ వైపు మళ్లిందా...? లేదంటే యథాలాపంగానే ఫోటోలు షేర్ చేశారా తెలియాలంటే ఆయనే స్పందించాల్సిన అవసరం ఉంది.











## మృతుల కుటుంబాలకు ఎర్రోళ్ల శ్రీనివాస్ పరామర్శ



గజ్వేల్, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః గజ్వేల్ పట్టణానికి చెందిన రిపోర్టర్ వేణు మాధవ్ మృతి చెందిన విషయం తెలుసుకొని ఎఫ్డిసి ఛైర్మన్ ప్రతాప్ రెడ్డితో కలిసి డా. ఎర్రోళ్ల శ్రీనివాస్ శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ పార్టీ పరంగా ఆదుకునేలా చూస్తామన్నారు. అదేవిధంగా దళిత సంఘం నాయకులు పొన్నాల కుమార్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యుల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్,ఎంపిటిసిల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు నవాజ్ మీరా, మర్కుక్, కొండపాక మండల అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, నూనెకుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట రమణరెడ్డి అక్రమ అరెస్టు ఖండిస్తున్నాం

### బీజేపి నాయకులు బండారు మహేష్



గజ్వేల్, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః గజ్వేల్ అంటే అభివృద్ధి అని చెప్పుకునే ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశాడని, అభివృద్ధి కేవలం మాటల్లో తప్ప చేతల్లో లేదని, నాలుగు రోడ్లు వేసి భవనాలు కట్టినంత మాత్రాన అభివృద్ధి కాదని బీజేపి నాయకులు బండారు మహేష్ అన్నారు. ఎవరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు రాలేదని, మల్లన్న సాగర్ బాధితులకు న్యాయం జరగలేదని, ఏ ఒక్కరికీ ఉద్యోగాలు రాలేదని, గజ్వేల్ అంతా పైన పటారం, లోన లొటారంలా ఉంది కాబట్టే అది తెలుసుకున్న కామారెడ్డి ఇంచార్జ్ కటిపల్లి వెంకట రమణరెడ్డి కామారెడ్డి ప్రజలను కేసీఆర్ మాయమాటలతో ఎలా మోసం చేయాలని చూస్తున్నాడో కేసీఆర్ బండారం బట్టబయలు చేయాలని గజ్వేల్ నియోజకవర్గ ప్రజల వాస్తవ విషయాలు వెంకటరమణరెడ్డి కామారెడ్డి ప్రజలకు తెలిపే ప్రయత్నం చేశాడన్నారు. ఈ ప్రయత్నంతో కేసీఆర్‌కు భయంతో పోలీస్ వ్యవస్థను గుప్పిట్లో ఉంచుకొని అర్ధరాత్రి కామారెడ్డి బీజేపి నాయకులను అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. కామారెడ్డి ప్రజలను గజ్వేల్ రాకుండా ఆపినంత మాత్రాన ప్రజలకు తెలియాల్సిన నిజాలు ఆగవన్నారు. గజ్వేల్ ప్రజలతో కలిసి మేమే ఛలో కామారెడ్డికి పిలుపునిచ్చి అక్కడికి వెళ్లి కేసీఆర్ గురించి, అతని మాయమాటలు నమ్మి మోసపోవద్దని చెప్పే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షులు పల్లె రమేష్ యాదవ్, నాయకులు తిరుపతిరెడ్డి, ఆనంద సాయి గౌడ్, నవీన్ ,ఢిల్లీ రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థికి ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆర్థిక సాయం



గజ్వేల్, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః విద్యార్థి ఉన్నత చదువులకు రాష్ట్ర ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ద్వారా చేయూతనిచ్చి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నట్లు మండల పిఎసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండలంలోని పలుగుగడ్డ గ్రామానికి చెందిన ఆరుముళ్ల ఉప్పలయ్య కుమారుడు భాను ప్రసాద్ హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీలో బిటెక్ చదువుతున్నాడు. కుటుంబంలో తలెత్తిన ఆర్థిక ఇబ్బందుల వల్ల వారి ఉన్నత చదువులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ విషయం ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన వారికి రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని ఎంపిటిసి కిరణ్ గౌడ్, ఇటిక్యాల సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గుప్త, పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్యలతో కలిసి పిఎసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనరెడ్డి ద్వారా అందజేశారు. వారి వెంట నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వాసుపత్రి ముందు కార్మికుల ధర్నా



సంగారెడ్డి, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః పెరిగిన వేతనాలు అమలు చేయాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదదిరి మాట్లాడుతూ ఆసుపత్రిలో పని చేసే కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 15 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిస్తే కాంట్రాక్టర్ మాత్రం కేవలం రూ. 13 వేలు మాత్రమే ఇస్తున్నాడని ఆరోపించారు. పెరిగిన వేతనాలు అమలు చేయకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి



పటాన్‌చెరు, సెప్టెంబర్ 01, మనం న్యూస్ః ప్రభుత్వం అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పటాన్‌చెరు ఐసిడిఎస్, సిడిపిఓకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఈనెల 11 నుండి అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్త సమ్మె చేపట్టడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడి ఉద్యోగులకు కనీస వేతనం నెలకు రూ. 26 వేలకు పెంచాలని డిమాండ్‌చేశారు. సుప్రీంకోర్టు ప్రకారం ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. పటాన్‌చెరు ప్రాజెక్టులో గత 23 ఏళ్లుగా పని చేస్తున్నారని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ కింద టీచర్లకు రూ. 10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెల 11 నుండి సమ్మెకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు నాగలక్ష్మి, సుజాత, నీరజ, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.